ఆలయాలను సందర్శించిన మాజీ మంత్రి

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 30: మండలంలోని వెల్కటూర్‌లో జరుగుతున్న వీరభద్ర స్వామి ఆలయ ఉత్సవాల్లో మంగళవారం మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని పొన్నాలలో శ్రీరేణుకా ఎల్లమ్మ దేవాలయ వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన బోనాలలో హరీశ్‌రావు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

పొన్నాలలో అమ్మవారిని దర్శించుకుంటున్న హరీశ్‌రావు

హరీశ్‌రావుకు ఆహ్వాన పత్రిక అందజేత

గజ్వేల్, ఏప్రిల్ 30: నేటి నుంచి ప్రారంభమయ్యే సీతారామ ఉమామహేశ్వర బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను మంగళవారం హైదరాబాద్‌లోని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుకు ఉత్సవ కమిటీ సభ్యులు కల్యాణ్‌కర్ నర్సింగరావు, సుంకరి బాలకుమార్ అందజేశారు. బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి పాల్గొన్నారు.

హరీశ్‌రావుకు ఆహ్వానపత్రిక అందజేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

ఎమ్మెల్యే వాహనం తనిఖీ

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), ఏప్రిల్ 30: దుబ్బాక నియోజకవర్గ పర్యటనలో భాగంగా మంగళవారం దుబ్బాక నుంచి అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రం మీదుగా కారులో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి వెళ్తుండగా అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలోని చెక్‌పోస్టు సమీపంలో వాహనాన్ని ఎన్నికల అధికారులు ఆపి తనిఖీ చేశారు. ఎన్నికల అధికారులకు ఎమ్మెల్యే సహకరించారు.

ఎమ్మెల్యే కారును తనిఖీ చేస్తున్న అధికారులు

వైభవంగా రేణుకాఎల్లమ్మ పండుగ

చేర్యాల, ఏప్రిల్ 30: చేర్యాల మండలంలోని ఆకునూరు, కొమురవెల్లి మండలంలోని ఐనాపూర్, గురువన్నపేట గ్రామాల్లో మూడు రోజులుగా వైభవంగా కొనసాగుతున్న రేణుకాఎల్లమ్మ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ముగిశాయి. గ్రామ దేవతలకు మహిళలు బోనాలు సమర్పించడంతో పాటు పుట్టకు ధ్వనిపోయడం, మైల పట్నం, అమ్మవారికి బోనాలు, కల్యాణోత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.కొమురవెల్లి మండలంలోని ఐనాపూర్‌లో ఎల్లమ్మ అమ్మవారికి బీఆర్ఎస్, జాగృతి రాష్ట్ర నాయకుడు, మాజీ సర్పంచ్ పబ్బోజు విజేందర్ పట్టువస్త్రాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మేరుగు కృష్ణ, బూరుగు స్వామి, మధు, వెంకటనారాయణ, వూడెం గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఐనాపూర్‌లో పట్టువస్త్రాలు సమర్పిస్తున్న జాగృతి రాష్ట్ర నాయకుడు విజేందర్

విధులు సక్రమంగా నిర్వహించాలి

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 30: పూర్తిగా విధులను అవగాహన చేసుకొని మైక్రో అబ్జర్వర్లు సక్రమంగా నిర్వహించాలని మెదక్ లోక్‌సభ జనరల్ అబ్జర్వర్ సమీర్ మాధవ్ కర్కోటి తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో మైక్రో అబ్జర్వర్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మను చౌదరితో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. సమీర్ మాధవ్ కర్కోటి పర్యవేక్షణలో మైక్రో అబ్జర్వర్ల రెండో విడత ర్యాండమైజేషన్ నిర్వహించారు. అంతకుముందు సిద్దిపేట పట్టణ శివారులోని ఇందూర్ ఇంజినీరింగ్ కళాశాలలోని సిద్దిపేట నియోజకవర్గ ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ మేరకు సిద్దిపేట నియోజకవర్గానికి 5 మంది, దుబ్బాక నియోజకవర్గానికి 24 మంది, గజ్వేల్ నియోజకవర్గానికి 29 మంది, హుస్నాబాద్ నియోజకవర్గానికి 26 మంది మైక్రో అబ్జర్వర్లను కేటాయించారు. అనంతరం జిల్లాలోని సిద్దిపేట, దుబ్బాక, గజ్వేల్ నియోజకవర్గాల ఏఆర్‌వోలు, ఎన్నికల వివిధ విభాగాల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టరేట్ కార్యాలయంలోని మీడియా సెంటర్, ఎంసీఎంసీ, సీ విజిల్, 1950 కాల్ సెంటర్, నేషన్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సెల్, ఇంటిగ్రేటెడ్ సెల్‌ను పరిశీలించి తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. అదనపు కలెక్టర్ గరీమాఅగర్వాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సమీర్ మాధవ్ కర్కోటి, కలెక్టర్ మనుచౌదరి

బీఆర్ఎస్‌ను గెలిపించాలి

ప్రచారంలో దూసుకుపోతున్న నాయకులు, కార్యకర్తలు .. బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

హుస్నాబాద్‌టౌన్: నాలుగోవార్డులో ప్రచారం చేస్తున్న ఆకుల రజితావెంకన్న తదితరులు

గజ్వేల్: అక్కారంలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న మాదాసు శ్రీనివాస్

హుస్నాబాద్‌టౌన్, ఏప్రిల్ 30: తెలంగాణ వాదాన్ని ఢిల్లీలో వినిపించేందుకు బీఆర్ఎస్‌ను గెలిపించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న కోరారు. హుస్నాబాద్ పట్టణంలోని 4వ వార్డులో మంగళవారం బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న నాయకుడు వినోద్‌కుమార్‌ను ఎంపీగా గెలిపించుకుందామని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మున్సిపల్‌వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనిత, మాజీచైర్మన్ సుద్దాల చంద్రయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అన్వర్, కౌన్సిలర్లు భాగ్యారెడ్డి, హరీశ్, సుప్రజ, రవీ, కోఆప్షన్ సభ్యుడు అయూబ్, బీఆర్ఎస్ నాయకులు ఆకుల వెంకట్, బొలిశెట్టి సుధాకర్, మల్లికార్జున్‌రెడ్డి, సారయ్య, లక్ష్మణ్‌నాయక్, రవీందర్, నవీన్‌కుమార్, సదానందం, చిరంజీవి, కొమురయ్య, భూపతిరెడ్డి, నిర్మల పాల్గొన్నారు.

వెంకట్రామిరెడ్డిని గెలిపించాలి

వర్గల్, ఏప్రిల్ 30: మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ వర్గల్ మండల నాయకులు వేలూరివెంకట్‌రెడ్డి, దేవగణికనాగరాజు, బొప్పిడి జయపాల్‌రెడ్డి, ఎండీహసన్, చింతల గణేశ్, భీమ్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జడ్పీటీసీ బాలమల్లుయాదవ్, ఎంపీపీ లతారమేశ్ గౌడ్‌తో కలిసి మల్లారెడ్డిపల్లి, గిర్మాపూర్, గోవిందాపూర్, సామలపల్లిలో ప్రచారం నిర్వహించారు. నాయకులు రాఘవరెడ్డి, వెంకటేశం, గణేశ్, రాములుగౌడ్, బాలమురళీ గౌడ్, కుమార్, యూత్ అధ్యక్షులు నాగరాజు, నర్సింహారెడ్డి, మహిపాల్‌రెడ్డి, మాధవరెడ్డి, జనార్దన్, కనకయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

సిద్దిపేటలో. .

సిద్దిపేట, ఏప్రిల్ 30: బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆపార్టీ నాయకులు కోరారు. పట్టణంలోని 15వ వార్డులో మాజీ కౌన్సిలర్ గురజాడ ఉమారాణీశ్రీనివాస్, 16వ వార్డులో స్థానిక కౌన్సిలర్ బర్ల మల్లికార్జున్, 17వ వార్డులో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కౌన్సిలర్ బ్రహ్మం, శ్రీకాంత్, శ్రీహరి, మణిదీప్‌రెడ్డి, ప్రశాంత్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

మర్కూక్, ఏప్రిల్ 30: మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ఎంపీపీ పాండుగౌడ్, జడ్పీటీసీ మంగమ్మారామచంద్రం, బాల్‌రెడ్డి, మేకల కనకయ్య పిలుపునిచ్చారు. మండలంలోని గణేశ్‌పల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ నరేందర్, శ్రీరాములు, మహేశ్,కార్యకర్తలు పాల్గొన్నారు.

కేసీఆర్ సహకారంతోనే గజ్వేల్ అభివృద్ధి

గజ్వేల్, ఏప్రిల్ 30: కేసీఆర్ సహకారంతోనే గజ్వేల్ అభివృద్ధి చెందిందని మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి అన్నారు. మంగళవారం పట్టణంలోని 2, 9, 15 వార్డుల్లో ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు.కార్యక్రమంలో వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, బాలమణి, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, నాయకులు శివకుమార్, కనకయ్య, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింగరావు, శ్రీధర్, సాయిరెడ్డి, దుర్గాప్రసాద్, తుమ్మ నర్సింహులు, ఉమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలకు బుద్ధిచెప్పాలి

గజ్వేల్, ఏప్రిల్ 30: కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని, మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఏఎంసీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని అక్కారంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మల్లేశం, వైస్ ఎంపీపీ కృష్ణగౌడ్, మాజీ సర్పంచ్ బాలచంద్రం, ఎంపీటీసీ ఆంజనేయులు, మండల సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రచారం పర్వంలో గులాబీ దళం

సిద్దిపేట టౌన్, ఏప్రిల్ 30 : మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని కోరుతూ గులాబీ దళం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నది. అందులో భాగంగా 5 వార్డు కౌన్సిలర్ అన్నగోని వినోద్‌గౌడ్ బీఆర్ఎస్ నేతలతో కలిసి ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

బోయిన్‌పల్లికి మద్దతుగా ప్రచారం

బెజ్జంకి, ఏప్రిల్ 30: బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బోయిన్‌పల్లి వినోద్‌కుమార్‌కు మద్దతుగా మండలంలోని చీలాపూర్‌లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. మల్లిఖార్జున్, శ్రీకాంత్, శ్రీనివాస్, జగన్, లక్ష్మారెడ్డి, హరీశ్, శేఖర్, బుగ్గయ్య, లక్ష్మణ్, సంతోష్ పాల్గొన్నారు.

వర్గల్:మల్లారెడ్డిపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొండపాక: బందారంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ తదితరులు

మర్కూక్: గణేశ్‌పల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



గజ్వేల్: ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, కౌన్సిలర్ మెట్టయ్య



సిద్దిపేట టౌన్: ఇంటింటి ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు



బెజ్జంకి: బీలాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సిద్దిపేట: గాడిచర్లపల్లిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆదుకున్న చెలిమి ఫౌండేషన్

గజ్వేల్, ఏప్రిల్ 30: అప్పులబాధతో ఆత్మహత్యకు పాల్పడిన రైతు కుటుంబానికి చెలిమి ఫౌండేషన్ అండగా నిలబడింది. మండలంలోని బంగ్లావెంకటాపూర్ గ్రామానికి చెందిన చిగురు స్వామి ఇటీవల అప్పుల బాధతో అత్మహత్య చేసుకున్నాడు. చెలిమి ఫౌండేషన్ సభ్యులు ముందుకొచ్చి మంగళవారం మృతుడి భార్య ప్రవంతికి రూ. 11,500 నగదు, నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు గుర్రం తులసీదాస్, ఆనంద్, శ్రీనివాస్, ఆంజనేయులు, టెంట్ నర్సింహులు, సంతోష్, యాట ఆంజనేయులు, పెదూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సరుకులు అందజేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

తలంబ్రాలు అందజేత

గజ్వేల్, ఏప్రిల్ 30: రామకోటి రామరాజుకు భద్రాచలం ఆలయ ఈవో శ్రావణ్‌కుమార్ 100 కిలోల ముత్యాల తలంబ్రాలను మంగళవారం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన శాలువాతో సన్మానించి అందజేశారు. ఆలయ ఈవో శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ 25 ఏండ్ల నుంచి నిర్విరామంగా రామకోటి లిఖింపజేయడంలో రామరాజు చేస్తున్న కృషిని అభినందించారు. కార్యక్రమంలో పాలుపంచుకున్న ఆయనకు ముత్యాల తలంబ్రాలు అందజేశారు.

ముత్యాల తలంబ్రాలను అందజేస్తున్న ఈవో శ్రావణ్‌కుమార్

టెన్త్ ఫలితాల్లో బాలికలదే పైచేయి

- మరోసారి రెండో స్థానం దక్కించుకున్న సిద్దిపేట
- జిల్లాలో 98.65 శాతం ఉత్తీర్ణత
- బాలురు 98.4, బాలికలు 98.8 శాతం

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 30: టెన్త్ ఫలితాల్లో జిల్లా మరోసారి అగ్రస్థానంలో నిలిచింది. మంగళవారం విడుదల చేసిన ఫలితాల్లో 98.65 ఉత్తీర్ణత శాతంతో జిల్లా రెండవ స్థానంలో ఉంది. మార్చి 18వ తేదీన ప్రారంభమైన పదోతరగతి పరీక్షలు ఏప్రిల్ 2వ తేదీ వరకు జరిగాయి. 2017-18లో టెన్త్ ఫలితాల్లో జిల్లా మూడో స్థానంలో ఉండగా.. 2021-22లో మొదటి స్థానం, గత రెండు సంవత్సరాల నుంచి వరుసగా జిల్లా రెండవ స్థానంలో ఉంది. టెన్త్ ఫలితాల్లోనూ బాలుర కంటే బాలికలే పై చేయి సాధించారు. జూన్ 3వ తేదీ నుంచి 13వ తేదీ వరకు టెన్త్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగుతాయని విద్యాశాఖ అధికారులు వెల్లడించారు.

98.65 శాతంలో రెండో స్థానంలో జిల్లా

టెన్త్ ఫలితాల్లో 98.65 ఉత్తీర్ణత శాతంతో జిల్లా రెండవ స్థానంలో ఉంది. జిల్లాలో 7,030 మంది బాలురు, 6,946 మంది బాలికలతో కలిపి మొత్తం 13,788 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. ఇందులో 6,920 మంది బాలురు, 6,868 మంది బాలికలతో కలిపి జిల్లాలో మొత్తం 13,976 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. బాలుర ఉత్తీర్ణత శాతం 98.44, ఉండగా బాలికల ఉత్తీర్ణత శాతం 98.88 ఉంది. దీని ప్రకారం బాలుర కంటే బాలికల ఉత్తీర్ణత శాతం అధికంగా ఉంది.

238 పాఠశాలల్లో 100 శాతం ఉత్తీర్ణత

జిల్లాలోని 238 ప్రభుత్వ పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి. ఇందులో అత్యధికంగా చిన్నకోడూర్ మండలంలోని 18 పాఠశాలలు 100 శాతం ఉత్తీర్ణత సాధించగా.. సిద్దిపేట అర్బన్ మండలంలో 16 పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించి రెండో స్థానంలో నిలిచింది. అక్బర్ పేట, భూంపల్లి మండలంలో 9 పాఠశాలలు, అక్కన్నపేట మండలంలోని 10 పాఠశాలలు, బెజ్జంకి మండలంలోని 12, చేర్యాల మండలంలో 11, ధూల్‌మిట్ట మండలంలో 4, దౌల్తాబాద్ మండలంలో 9, దుబ్బాక మండలంలో 13, గజ్వేల్ మండలంలో 10, హుస్నాబాద్ మండలంలో 7, జగదేవ్‌పూర్ మండలంలో 8, కోహెడ మండలంలో 13, కొమురవెల్లి మండలంలో 4, కొండపాక మండలంలో 12, కుకునూరుపల్లి మండలంలో 4, మద్దూరు మండలంలో 8, మర్కూక్ మండలంలో 3, మిరుదొడ్డి మండలంలో 9, ములుగు మండలంలో 6, నంగునూరు మండలంలో 10, నారాయణరావుపేట మండలంలో 5, రాయపోల్ మండలంలో 7, సిద్దిపేట రూరల్ మండలంలో 11, తొగుట మండలంలో 7, వర్గల్ మండలంలో 12 పాఠశాలలు 100 శాతం ఫలితాలు సాధించాయి.

10 జీపీఏ సాధించిన 153 మంది

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుకున్న 153 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించారు. నంగునూరు మండలంలో అత్యధికంగా 25 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 10 జీపీఏ సాధించగా.. అత్యల్పంగా చేర్యాల మండలంలో ఒక విద్యార్థికి మాత్రమే 10 జీపీఏ వచ్చింది. గత సంవత్సరం జిల్లాలో 126 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 10 జీపీఏ సాధించగా.. ఈ సంవత్సరం 153 మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించినట్లు అధికారులు వెల్లడించారు.

విద్యార్థులను అభినందించిన హరీశ్‌రావు

సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 30 : టెన్త్ ఫలితాల్లో జిల్లా రెండో స్థానం సాధించడంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విద్యార్థులు, వారి తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మరోసారి జిల్లా గౌరవాన్ని, ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులకు మార్గదర్శకులుగా ఉండి, వారిని సన్మార్గంలో నడిపిస్తూ.. పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యేలా తీర్చిదిద్దిన తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. నిరంతరం జిల్లా యంత్రాంగాన్ని పర్యవేక్షణ చేసిన కలెక్టర్, విద్యాశాఖ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలన్నారు. ఈ మేరకు పదిలో పాసైనా సంతోషంలో ఉన్న విద్యార్థులు, తల్లిదండ్రులతో మాజీ మంత్రి హరీశ్‌రావు ఫోన్‌లో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మీ బిడ్డను డాక్టర్ చేస్తావా.. మీ కొడుకుని ఇంజినీర్ చేయండి అంటూ ఆత్మీయంగా మాట్లాడారు. మీ బిడ్డ పాసైంది శుభాకాంక్షలు అంటూ.. సంతోషంగా ఉన్నావా అంటూ వారితో ఆత్మీయంగా ముచ్చటించారు.

మద్యం పట్టివేత

మిరుదొడ్డి, ఏప్రిల్ 30: అనుమతులు లేకుండా విక్రయిస్తున్న మద్యాన్ని పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసిన సంఘటన మండలంలోని ధర్మారంలో మంగళవారం చోటు చేసుకుంది. మిరుదొడ్డి ఎస్సై బి.పరశురాములు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన బత్తిని స్రవంతి తన ఇంట్లో అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తుంది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు స్రవంతి ఇంట్లో పోలీసులు తనిఖీ చేయగా 14,300 లీటర్ల మద్యం లభించింది. అక్రమంగా మద్యం అమ్మతున్న బత్తిని స్రవంతిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నేడు సర్వసభ్య సమావేశం

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 30: మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రామ్మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలతో హాజరు కావాలని ఆయన సూచించారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

మిరుదొడ్డి (అక్బర్‌పేట-భూంపల్లి), ఏప్రిల్ 30: పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా స్వాధీనం చేసుకొని బాధితుడికి అందజేసిన ఘటన అక్బర్‌పేట-భూంపల్లి మండలం వీరారెడ్డిపల్లిలో మంగళవారం చోటు చేసుకుంది. భూంపల్లి ఎస్సై రవికాంతారావు తెలిపిన వివరాల ప్రకారం..గ్రామానికి చెందిన బోయ ప్రవీణ్ రెండు నెలల క్రితం సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా ఫోన్‌ను స్వాధీనం చేసుకొని బాధితుడికి అప్పగించినట్టు ఎస్సై తెలిపారు.

పెరిగిన ఆస్తి పన్ను వసూళ్లు

చేర్యాల, ఏప్రిల్ 30 : మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి పన్ను వసూళ్లు పెరిగాయని కమిషనర్ గోల్కొండ నర్సయ్య తెలిపారు. పట్టణంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. చేర్యాల పురపాలక సంఘం పరిధిలో ఆస్తి పన్ను వసూళ్ల పై 5శాతం తగ్గింపు గడువు ముగియడంతో రూ.27లక్షల పన్ను వసూలు చేసినట్లు తెలిపారు. గతేడాది 5శాతం తగ్గదలతో రూ. 8లక్షలు మాత్రమే వసూలు అయ్యాయని, ప్రస్తుతం రూ. 27లక్షలను మున్సిపాలిటీ వసూలు చేసిందన్నారు. ఆయనతో సిబ్బంది కృష్ణ, సర్వర్, శ్రీనివాస్, యాదగిరి, గంగాధర్, వెంకటేశ్, శ్రవణ్ ఉన్నారు.

బాల సదనంలో యోగా శిబిరం

సిద్దిపేట, ఏప్రిల్ 30: మానసిక, శారీరక వికాసానికి యోగా ఉపయోగపడుతుందని జిల్లా సంక్షేమాధికారి సావిత్రి అన్నారు. మంగళవారం సిద్దిపేటలోని బాల సదనంలో జిల్లా యోగాసనా స్పోర్ట్స్ ఆధ్వర్యంలో అనాథ పిల్లలకు యోగా శిక్షణా శిబిరం నిర్వహించారు. జిల్లా బాలల సంరక్షణ అధికారి రాము, యోగాసనా స్పోర్ట్స్ రాష్ట్ర కార్యదర్శి తోట సతీశ్, బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ మమత, జిల్లా యోగాసన స్పోర్ట్స్ అధ్యక్షుడు తోట అశోక్, గౌరవ అధ్యక్షుడు అంజయ్య, సూపరింటెండెంట్ రమా, వార్డెన్ రజిత, యోగా శిక్షకురాలు మనిషా పాల్గొన్నారు.

సీపీఎం నాయకుల ప్రచారం

చేర్యాల, ఏప్రిల్ 30 : మండలంలోని కడవేర్గు, పోతిరెడ్డిపల్లి, పెద్దరాజుపేట, నాగపురి గ్రామాల్లో సీపీఎం భువనగిరి అభ్యర్థిని ఆదరించాలని కోరుతూ హమాలీ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్‌మావోల ఆధ్వర్యంలో సీపీఎం నాయకులు మంగళవారం ప్రచారం నిర్వహించారు.

విరాళం అందజేత

మద్దూరు(ధూళిమిట్ట), ఏప్రిల్ 30: ధూళిమిట్ట మండల కేంద్రంలో రేణుకాఎల్లమ్మ ఆలయ నిర్మాణానికి మంగళవారం జాలపల్లి మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మీ సాగర్ రూ. 10వేలు కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా విరాళాన్ని అందజేసిన మాజీ సర్పంచ్‌ను కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు.

ఎలుగుబంటి సంచారం

దుబ్బాక, ఏప్రిల్ 30: దుబ్బాక నియోజకవర్గంలోని అక్బర్‌పేట-భూంపల్లి మండలం బొప్పాపూర్ శివారులో ఎలుగుబంటి సంచరించినట్లు ఆరోపణలు రావడంతో మంగళవారం అటవీశాఖ అధికారులు స్పందించారు. రైతుల సమాచారం మేరకు గ్రామ శివారులో ఎలుగుబంటి సంచరించిన ప్రదేశాల్లో పాదముద్రలు సేకరించారు. పొలాల వద్దకు వెళ్లే రైతులు అప్రమత్తంగా ఉండాలని ఫారెస్ట్ బీట్ అధికారి శ్రీకాంత్ సూచించారు.

వేణుగోపాల్‌రావు సేవలు చిరస్మరణీయం

హుస్నాబాద్, ఏప్రిల్ 30: వేణుగోపాల్‌రావు సేవలు చిరస్మరణీయమని వక్తలు అన్నారు. మంగళవారం హుస్నాబాద్‌లోని ఎల్ఐసీ కార్యాలయంలో ఏఐఐఈఏ ఆధ్వర్యంలో ఆయన తృతీయ వర్ధంతి నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బ్రాంచి మేనేజర్ కే రవీందర్, యూనియన్ ప్రధాన కార్యదర్శి పెద్ది సదాశివరెడ్డి, బ్రాంచి అధికారులు, ఏజెంట్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

VIKAS HIGH SCHOOL
English Medium-Day Cum Residential
PONNAL - SIDDIPET - Siddipet Dist
Cell : 9912219239, 9848850773
In SSC 2024, Vikas is Consistent in it's Vibrancy
100%
Congratulations to all the Students on their first taste of Victory
Congratulations
SSC 2023-24 RESULTS
An another feather in the crown of VIKAS
100% PASS
GPA 10 9.5 9.7 9.6 9.5 9.3 9.2 9.0 9 GPA
No.of. Students 17 15 18 01 16 23 18 19 71
ADMISSIONS ARE OPE